ప్రజాశక్తి
బుధవారం 02 జులై 2025 5 కర్నూలు





రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్

పౌష్టికాహార పంపిణీలో...

మీనమేషాలు...!

- ఎంపిడిఒ కీలకపాత్ర - సిడిపిఒ ప్రేక్షక పాత్ర - అయోమయంలో గర్భిణులు, బాలింతలు, బాలలు

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్

బాలలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి అంగన్వాడీ సెంటర్లకు ముష్టికాహార సరుకులను పంపిణీ చేస్తోంది. సక్రమంగా పంపిణీ చేయకుండా అధికారుల ఆజ్ఞలతో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు శిరసావహిస్తూ బాలలకు పౌష్టికాహారం నిలిపి వేశారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇక్కడే తగు పర్యవేక్షణ చేపట్టాల్సిన యంత్రాంగమంతే మీనమేషాలు లెక్కిస్తున్నట్లు సమాచారం. బాలలకు రోజుకు ఉడికించిన ఒక గుడ్డుతో పాటు పాలు , చిక్కి, మధ్యాహ్నం వేళ ఒక రోజు అన్నం పప్పు మరొక రోజు అన్నం సాంబారు వండిచి అందించాల్సి ఉంది. అదే బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు నెలకు మూడు కిలోల బియ్యం, కిలో కంది పప్పు, అరకిలో మంచి నూనెతో పాటు బాలామృతం , ఐదు నెలల లోపు శిశువులుంటే నెలకు 24 గుడ్లు వంటివి అందించాల్సి ఉంది. అలా కాకుండా ఈ మండలంలో పౌష్టికాహార పంపిణీ అసంపూర్ణంగా జరుగుతుందని తెలుస్తోంది. ప్రధానంగా ఎంపిడిఒ రాముడు కీలక పాత్ర, సిడిపిఒ వరలక్ష్మి దేవమ్మ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లు వినిపిస్తున్న వార్తలు మండలంలో చక్కర్లు కొడుతోన్నాయి. కోడుమూరు మండలంలో 78 అంగన్వాడీ కేంద్రాలు కలవు. అంతటికి గాను బాలింతలు 423, గర్భిణీలు 631 , 0 నుండి ఐదు సంవత్సరాల బాలలు 5720 ఉన్నారు. బాలలకేమో రోజుకు ఉడికించిన పాలు, ఒకగుడ్డు, చిక్కిలతో గర్భిణీ, బాలింతల లబ్ధిదారుల సంఖ్యను బట్టి ప్రతినెల ఒక్కొక్కరికి 25 కోడిగుడ్లు బాలామృతం కిట్లు ఇవ్వాల్సింది. అంగన్వాడీలు వీటిని నిలిపివేశారు. ఇలా అయితే రక్తహీనత నుంచి బయట పడటం ఎలా అంటూ పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన బాలలకు సరైనా పోషక ఆహారం అందక చిన్నతనంలోనే వ్యాధుల బారిన పడుతున్నారు. అటువంటి వారికి పోషక ఆహారం అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటి ద్వారా పిల్లలకు పోషక ఆహారం అందజేస్తూ బాల్యదశలో నుండే విద్య, వినయం,క్రమశిక్షణ, ఆటలు, పాటలు అలవరచూకోనేందుకు ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకొంది. వీటితో పాటు కిశోర బాలికలు, బాలింతల్లో పోషకాహార లోపాలను గుర్తించే ఉద్దేశంతో రూ.కోట్లాది ఖర్చు చేస్తోంది.



40 గ్రాముల కంటే తక్కువగా ఉన్న కోడిగుడ్డు

ఆధార్ సాకుతో పౌష్టికాహారంలో కోతలు, నిలిపివేతలు

ఆధార్ లేదని సాకుకో పసిపిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం కోతలు విదిస్తున్నారు. ప్రధానంగా పుట్టిన శిశువులకు చాలా వరకు వేలి ముద్రలు సరిగ్గా పడక ఆధార్ రావడం లేదు. కొంతమందికేమో ఆరు నెల్లకే ఆధార్ వస్తోంది. కొంతమందికేమో ఏడాది దాటినా వేలి ముద్రలు తీసుకోవడంలో సర్వర్ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఆధార్ ఉన్న లేకున్నా పుట్టినప్పటి నుంచి మూడు సంవత్సరాల వరకు పిల్లలకు ప్రతిరోజు ఒక గుడ్డు చొప్పున 30 రోజులకు 30 గుడ్లని ఇవ్వాల్సిన అంగన్వాడీ కేంద్రాలు పసిపిల్లలకు ఆధార్ లేదని సాకుతో పౌష్టిక ఆహారం నిలిపివేయడమేంటని పలువురు వాపోతున్నారు. సాధారణంగా సంవత్సరంలోపు పిల్లలకు వేలిముద్రలు సరిగా పడకపోవడం, ఐరిస్ సమస్యలు, పసి పిల్లలకు జన్మదిన పత్రం లేకపోవడం తదితర కారణాలు సర్వ సాధారణమే. ఇదే అదునుగా భావించి అంగన్వాడీ సెంటర్లు సంవత్సరంలోపు పిల్లలకు పోషక ఆహారం నిలిపివేశారు. ఆధార్ లేనిదే పౌష్టికాహారం ఇవ్వబోమని అంగన్వాడి టీచర్లు తెగేసి చెబుతున్నారు. ఇందులో సంబంధించిన అధికారులు ఎంపిడిఒ రాముడు, సిడిపిఒ వరలక్ష్మి, దేవమ్మ ఆధార్ లేని పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వకూడదని ఆదేశాలు ఇస్తున్నట్లు ఆంతర్యమేమిటోనని విమర్శలు వినిపిస్తున్నాయి.

పిట్ట గుడ్లు కాదు... కోడిగుడ్లే

అంగన్వాడీల ద్వారా సరఫరా అయ్యే కోడిగుడ్లు చాలా చిన్న సైజులో ఉంటున్నాయి. వీటిని చూస్తే పిట్ట గుడ్ల మాదిరి మరీ చిన్నవిగా ఉంటున్నాయి. సాధారణంగా ప్రతి కోడిగుడ్డు 40 గ్రాముల నుంచి 50 గ్రాముల వరకు ఉండే వాటిని మాత్రమే సరఫరా చేయాలి. దీనికి విరుద్ధంగా 40 గ్రాముల కంటే తక్కువగా ఉన్న కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పలువురు తల్లులు చిన్న సైజు కోడి గుడ్లను ప్రజాశక్తికి చూపిస్తూ ఒక్కబుక్కకు కూడా సరిపోదని ఇలాంటి వాటిని దేనికి సరఫరా చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

ఎంపిడిఒ ఎసి రాముడు వివరణ:

ప్రభుత్వ ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆధార్ లేని పిల్లలకు పౌష్టిక ఆహారం నిలిపివేశారు. ఈ రకంగా నైనా పిల్లలకు ఆధార్ తీసుకుంటారని ఉద్దేశ్యంతో మూడు నెలల కిందట అంగన్వాడీలకు ఆదేశాలు ఇచ్చారు.

తల్లి ఆధార్‌తో పౌష్టికాహారం ఇవ్వాలి

- జిపి.వీరన్న సిఐటియు మండల కార్యదర్శి, కోడుమూరు



తల్లిదండ్రులను పిల్లల ఆధార్ కావాలని అడుగుతున్నారు. దీనిని అడ్డు పెట్టుకొని తల్లులకు పౌష్టిక ఆహారం ఇవ్వడం లేదు. తల్లి ఆధార్ ఆధారం చేసుకుని పౌష్టిక ఆహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం..

అర్హులకు ఇళ్ల పట్టాలిస్తాం...

రెవెన్యూ అధికారులతో మంత్రి టిజి భరత్ సమీక్ష

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. మంగళవారం ఉదయం స్టేట్ గెస్ట్ హౌస్‌లో మంత్రి టిజి భరత్.. జెసి డాక్టర్ బి.నవ్య, కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, కర్నూలు తహశీల్దార్ వెంకట రమేష్, అర్బన్ తహశీల్దార్ రవి, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విధంగా కర్నూలులో కూడా పంపిణీ చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. నగరంలోని పంప్‌హౌస్ సమీపంలో ఉన్న గుడిసె కొట్టాల ప్రజలకు ఇళ్ల పట్టాలిస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు వారికి పట్టాలు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారికి వారి పేరు మీద పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గతంలో ఇళ్ల పట్టాలిచ్చిన వారికి స్థలాలు లేవని చాలా మంది తన దృష్టికి తీసుకువచ్చారని.. ఈ వివరాలు తీసుకొని పట్టాలు ఉన్నప్పటికీ స్థలాలు లేని వారికి స్థలాలు చూపించాలని చెప్పారు. బుధవారపేట ప్రాంతంలో నివాసితుల వివరాలు తీసుకొని పట్టాలు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. 2014కి ముందు ఈ.తాండ్రపాడులో పట్టాలిచ్చిన ప్రాంతంలో స్థలాలు గుర్తించలేని పరిస్థితి నెలకొందని..ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. వెంకటరమణ కాలనీ మున్సిపల్ వాటర్ వర్క్స్ ఎదురుగా ఉన్న నాలుగున్నర ఎకరాల డాబిట్ ల్యాండ్ పోలీసు వారి దగ్గర నుండి కర్నూలు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకోవటానికి కావలసిన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఎ.పి.సి క్యాంపులో ప్రభుత్వ గృహ సముదాయాల్లో శిథిలావస్థకు చేరిన గృహాలను పూర్తిగా తొలగించి చదును చేయాలని ఆ స్థలాలను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి అనుకూలంగా మార్చాలని ఆదేశించారు.

పింఛన్లకు రూ.102.89 కోట్లు



పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

– పంపిణీలో పాల్గొన్న మంత్రి టిజి. భరత్, కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పథకం కింద జులై మాసంలో జిల్లాలో అర్హులైన 236640 మంది లబ్ధిదారులకు రూ.102.89 కోట్లు మంగళవారం పంపిణీ చేవారు. మంగళవారం ఉదయం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , కర్నూలు నగరంలో మంత్రి టిజి. భరత్ పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మంత్రి టీజీ , జిల్లా కలెక్టర్ సంభాషించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి రమణారెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఓర్వకల్ మండల టిడిపి అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, నాయకులు విజయుడు, కాజామియా, తహశీల్దార్ విద్యాసాగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు చరిత్ర, సంస్కృతి గొప్పది

- రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా చరిత్ర సంస్కృతి గొప్పదని క్లస్టర్ యూనివర్సిటీరిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్సిటీ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో కర్నూలు జిల్లా 167వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కర్నూలు జిల్లా మేధావుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కర్నూలు జిల్లా చరిత్రలో ఎంతోమంది మేధావులు స్వాతంత్ర సమరంలో పోరాడారన్నారు. అలాంటి వారి గురించి తెలుసుకోవాల్సిన అవసరం నేటి యువతకు ఎంతైనా ఉందన్నారు. నేటి తరం యువత ఎక్కువగా కష్టపడే తత్వాన్ని అలవాటు చేసు కోవాలన్నారు. అలా చేసుకున్నపుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. అదేవిధంగా క్లస్టర్ యూనివర్సిటీ గురించి మాట్లాడుతూ 167 మంది అధ్యాపకులతో రాష్ట్రంలోనే ఎక్కువ మంది అర్హత కలిగిన అధ్యాపకులు ఉన్న యూనివర్సిటీగా క్లస్టర్ యూనివర్సిటీగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్, సభాధ్యక్షులు డాక్టర్ ఇందిరశాంతి మాట్లాడుతూ కర్నూలు జిల్లా చరిత్ర, సంస్కృతి విశిష్టమైనదని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అనేక రకాల త్యాగాలు, బలిదానాలు ఫలితంగానే జిల్లాకు జాతీయ స్థాయిలో కీర్తి దక్కినదని చెప్పారు. గాడి చర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర కల్కూర మాట్లాడుతూ కర్నూలు జిల్లా అన్ని రంగాలలో అంటే రాజకీయ, ఆర్థిక, సామాజిక , ఆధ్యాత్మికంగా ఒక చక్కటి సంస్కృతిని, జీవనశైలిని కలిగి ఉందని తెలిపారు. దేశానికి ఒక రాష్ట్రపతిని , ఒక స్పీకర్‌ను , ఒక ప్రధానిని, ముగ్గురు ముఖ్య మంత్రులను, ఒక గవర్నర్‌ను అందించిన ఘనచరిత్ర ఈ జిల్లాది అని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మేధావుల వేదిక వ్యవస్థాపకులు ఆచార్య మన్సూర్ రెహమాన్ మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర పోరాటానికి 57 సంవత్సరాల ముందే కర్నూలులో మూడు గొప్ప తిరుగుబాట్లు జరిగాయని, తెర్నేకల్ గ్రామం, కర్నూలు సంస్థానం, 66 గ్రామాల పరిధిలో పాలేగాళ్ల తిరుగుబాట్లు ఈ గడ్డ పౌరుషాన్ని తెలియజేస్తున్నాయన్నారు. మేధావుల విషయానికి వస్తే 1954 లో మొదటిసారి ప్రవేశపెట్టిన పద్మ పురస్కారాలలో కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు మేధావులకు అరుదైన గౌరవం లభించిందన్నారు. క్లస్టర్ విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ అఖ్తర్‌భాను మాట్లాడుతూ వివిధ రంగాలలో కర్నూలు జిల్లా సాధించిన ప్రగతి మిగతా ప్రాంతాలకు మార్గదర్శకమైనదని, జిల్లా నుంచి అనేకమంది మేధావులు జాతికి సేవలందించారని, నేడు జిల్లా పరిస్థితి ఆశాజనకంగా లేకపోడం దురదృష్టకరమన్నారు. యువత నాటి నాయకుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోని జిల్లాకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. కెవి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి మాట్లాడుతూ కర్నూల్ చరిత్ర ఘనంగా ఉన్న అభివృద్ధి పరంగా ఇంకా ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికీ జిల్లాలో కొన్ని ప్రాంతాలు ఆశించినంతగా విద్యాపరంగా ఉన్నత లక్ష్యాలను చేరుకోలేకపోయారని అన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు కేక్ కట్ చేశారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొమెంటో, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమశేఖర్, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న అతిథులు



సీనియర్ వైద్యులను సన్మానిస్తున్న కెఎంసి ప్రిన్సిపల్, సూపరిన్‌టెన్‌డెంట్

కెఎంసిలో ఘనంగా డాక్టర్స్ డే

-గురువులు సీనియర్ డాక్టర్స్ ఆదర్శవంతులు -కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ


ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వైద్య కళాశాలలో టీచింగ్ డాక్టర్స్‌కు వారి గురువులు సీనియర్ వైద్యులే ఆదర్శవంతులని వారి అడుగుజాడల్లో నేటి విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందిస్తున్నామని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నేషనల్ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని కాలేజీలోని కౌన్సిల్ హాలులో సీనియర్ వైద్యులు గురువులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్లు వారిని ఘనంగా సన్మానించారు. సీనియర్ వైద్యులు డాక్టర్ సుదర్శన్, డాక్టర్ నిరుపమ, డాక్టర్ జిక్కి, డాక్టర్ గఫూర్, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్. జాహ్నవి, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ గిడ్డయ్య, డాక్టర్ మహేంద్రకుమార్, డాక్టర్ సీతారామయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్‌లు డాక్టర్ సాయిసుధీర్, డాక్టర్ హరిచరణ్, డాక్టర్ రేణుకాదేవి, డాక్టర్ విజయానంద బాబు, డాక్టర్ సింధియా శుభప్రద వివిధ విభాగాదిపథులు, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-పత్తికొండ

వత్తికొండ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం గైనకాలజిస్ట్ డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. డాక్టర్లు కేక్ కట్ చేసి రోగులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆది నాగేష్, వెంకటేశ్వర్లు, హారిక, సత్యనారాయణ రెడ్డి, కాసిం తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న డాక్టర్ కల్పన , తదితరులు

సంగీత కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

కర్నూలు నగరంలోని ప్రభుత్వ శారద సంగీత నత్య కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ సుకుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. గాత్రం, వయోలిన్, మృదంగం, కూచిపూడి, నత్య విభాగాలలో అడ్మిషన్లు ఉన్నాయన్నారు. 2025 జులై ఒకటి నాటికి 10 సంవత్సరాలు పూర్తి అయిన అందరికీ అర్హత ఉందన్నారు. నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన వారు, రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సుకు అర్హులన్నారు. విద్యార్థులు ఉద్యోగుల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం తరగతులను నిర్వహిస్తున్నామని, 31 ఆగస్టు నాటికి అడ్మిషన్లు పూర్తి చేస్తామని అన్నారు.

పోక్సో కేసులో నిందితునికి 20 యేళ్ల ఖైదు

-రూ. 25 వేలు జరిమాన
-కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు
-గుడ్‌ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం



ప్రజాశక్తి-పత్తికొండ : కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షలకు గట్టి చర్యలు చేపట్టారు. నిందితుడు షేక్ చాంద్ బాషా, అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లాకు చెందిన వాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు. నిందితుడు షేక్ చాంద్‌బాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక బాలిక పట్ల అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పత్తికొండ పట్టణానికి చెందిన మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7న పత్తి కొండ యుపిస్ పోలీసు స్టేషన్‌లో పోక్సో యాక్ట్ కింద 2012 నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు. అప్పటి డోన్ డిఎస్‌పి వై. శ్రీనివాస రెడ్డి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఇ.రాజేంద్రబాబు నిందితుడు షేక్ చాంద్ బాషా కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువ రించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడ గిస్తారని తెలిపారు. తక్కువ కాల వ్యవధిలోనే ఈ కేసులో ట్రైల్‌ను పూర్తిచేసి సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టుటకు కృషి చేసిన పత్తికొండ డిఎస్‌పి వెంకట్రామయ్య ను, పత్తికొండ యుపిఎస్ సిఐ జయన్నలను ఎస్‌పి అభినందించారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పిపి సివి. శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి డోన్ డిఎస్‌పి వై. శ్రీని వాస రెడ్డి , పత్తికొండ కోర్టు కానిస్టేబుల్స్ పిఎండి హనీఫ్ లను కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ అభినందించారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టుతీర్పు ఒక గుణపాఠం కావాలని ఎస్‌పి పేర్కొన్నారు.

9న సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ హమాలీ యూనియన్ కార్మికుల విస్తతస్థాయి సమావేశం యూనియన్ అధ్యక్షులు గోవిందు అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్ నరసింహులు, నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా మాట్లాడుతూ ఈనెల 9న దేశ వ్యాప్తంగా ఉద్యోగ,కార్మిక, కర్షక కార్మికసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాపిత సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ కార్మికులకు ఉన్న 29 చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్పు చేశారని అన్నారు కార్మికుల హక్కులు హరించే విధంగా చేసి యజమానులకు అనుకూలంగా చట్టాలను చేస్తున్నాడని అన్నారు. కేంద్రం చేసిన చట్టాలను రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను అమలుచేయాలని దురుద్దేశంతో మంత్రివర్గ సమావేశం నిర్వహించి ఉద్యోగులు కార్మికులు ఎనిమిది గంటల పని కాకుండా రోజు 12 గంటల పని చేయాలని, మహిళలు రాత్రి వేళల్లో డ్యూటీలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం చేసందని అన్నారు. ఈ నిర్ణయం చాలా దుర్మార్గమని, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎనిమిది గంటల పని దినాన్ని గనక మారిస్తే రాబోయే రోజుల్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తారని వారు అన్నారు. కర్నూలు జిల్లాపరిషత్తు కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వరకు కార్మిక మహా ప్రదర్శన ఉంటుందని ఈ ప్రదర్శన సమ్మె కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. హమాలీయూనియన్ నాయకులు మారెన్న మహేష్, నాగన్న వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్.నరసింహులు

తాగునీటి సరఫరాపై శ్రద్ధేది?

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో వర్షాకాలం కూడా వేల రూపాయలు వెచ్చించి ప్రతిరోజు నీళ్ల కొనే పరిస్థితి ఏర్పడిందని.. ఇంకా ఎన్నిరోజులు ఇలా నీళ్ల ట్యాంకర్లు కొనాలి ? అంటూ బాబా బృందావన్ నగర్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, న్యాయవాది వి. రహంతుల్లా, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం పిపిఎస్ఎస్ ప్రతినిధి బృందం తాగునీటి సరఫరా సక్రమంగా జరగక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన 30 ఏళ్ల క్రితం బాబా బృందావన్ నగర్ ఏర్పడిందన్నారు. 25 ఏళ్ల నుండి ఎప్పుడూ తాగునీటి సమస్య రాలేదని తెలిపారు. 20 ఏళ్ల క్రితం తను కార్పొరేటర్ గా ఉన్న సమయంలో కూడా ఇలా తాగునీటి సమస్యనే లేదని ఇరిగినేని పుల్లారెడ్డి అన్నారు. ఆరోగ్యం బాగా లేని వారు.వృద్ధులు, మొదటి రెండవ అంతస్తులో ఉన్నవారు, తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా ఇంటి పన్నులు పెంచడంపై చూపుతున్న శ్రద్ధ తాగునీటి సరఫరా పై లేదని విమ ర్శించారు. తాగునీటి సమస్యను పరిష్కరించకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే మున్సిపల్ కార్యాలయం ఎదుట బైటాయించాల్సి వస్తుందని హెచ్చరించారు. కమిషనర్ సూపరిండెంట్ ఇంజనీరు వెంటనే ఈ కాలనీలో పర్య టించి తాగునీటి సమస్యను పరిష్క రించాలని కోరారు. ఈ పర్యటనలో మహమ్మద్ యూ నుస్, షేక్ అన్వర్ బాష పాల్గొన్నారు.



బాబాబృందావన్‌నగర్‌లో ట్యాంకర్లద్వారా నీటి కొంటున్న దృశ్యం



డాక్టర్ శంకర్‌శర్మను సన్మానిస్తున్న పుల్లారెడ్డి దంతవైద్య కళాశాల కరస్పాండెంట్ మురళీధర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నాగలక్ష్మీరెడ్డి , తదితరులు

వైద్య వృత్తికి వన్నెతెచ్చిన బిసిరాయ్

జాతీయ వైద్యుల దినోత్సవంలో డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వైద్యవృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ బిసిరాయ్ జన్మదినం, మరణించిన రోజూ రెండూ జులై ఒకటి అయినందున ఆయన స్మారకార్థం ప్రతీ ఏడాది వైద్యుల దినోత్సవంగా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్డర్ శంకర్‌శర్మ తెలిపారు. డాక్టర్స్ డే వేడుకలను కర్నూలు పుల్లారెడ్డి దంతవైద్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు వైద్యులు శంకర్ శర్మ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం విశిష్టతను డాక్టర్ శంకర్‌శర్మ దంత వైద్య విద్యార్థులకు వివరించారు. ప్రతి సంవత్సరం జులై ఒకటిన జాతీయ వైద్యుల దినత్సవంగా నిర్వహిస్తామని, ఇందుకు కారణం వైద్యసేవకే వన్నెతెచ్చిన బిసిరాయ్ అని తెలిపారు. బిసి రాయ్ జన్మదినం, మరణించిన రోజూ రెండూ జులై ఒకటి అని అందుకే ఆయన స్మారకార్థం ప్రతీ ఏడాది వైద్యుల దినోత్సవంగా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆయన పేరు మీద వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి 1976 నుంచి అవార్డులు అందిస్తున్నారన్నారు. వైద్య విద్యార్థులు వారి ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. డాక్టర్లు పేషంట్లతో మంచిగా మాట్లాడి వారికి చికిత్స అందించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో సెల్‌ఫోన్ వినియోగం ఎక్కువగా ఉందని కనీసం రోజులో ఒక గంట సమయం అయినా సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. డెంటల్ కళాశాల యాజమాన్యం డాక్టర్ శంకర్ శర్మను ఘనంగా సన్మానించారు. జి. పుల్లారెడ్డి దంత వైద్య కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ నాగలక్ష్మిరెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు, దంత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-పత్తికొండ

హోటల్, టీ బ్రేక్, కిరాణా షాపులు, కూరగాయల షాపులు, వివిధ రకాల వ్యాపార దుకాణాలు యాజమాన్యాలు ట్రేడ్ లైసెన్స్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని పత్తికొండ డిప్యూటీ ఎంపిడిఒ నరసింహులు అన్నారు. మంగళవారం పత్తికొండలో పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్సు తీసుకోవడం వల్ల దుకాణాల ముందు పారిశుధ్య కార్మికుల చేత పరిసరాలను పరిశుభ్రంగా చేయిస్తామని అన్నారు. ఈనెల 2 నుండి 10 వరకు ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ట్రేడ్ లైసెన్ కోసం ఆధార్ కార్డు తీసుకొని గ్రామపంచాయతీ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- డిఎల్‌పిఒ తిమ్మక్క



మాట్లాడుతున్న డిఎల్‌పిఒ తిమ్మక్క

ప్రజాశక్తి - నందవరం

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని డిఎల్‌పిఒ తిమ్మక్క తెలిపారు. మంగళవారం ఆమె నందవరం గ్రామంలో పర్యటించారు. పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. వసూలైన మొత్తాన్ని ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని సిబ్బందికి తెలిపారు. అలాగే సచివాలయ హాజరు పట్టికను పరిశీలించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆలస్యంగా వచ్చినా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె గ్రామంలో తిరుగుతూ ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను చెత్త నుంచి సంపద కేంద్రాలకు తీసుకెళ్లాలని, గ్రామాలు అపరిశుభ్రంగా ఉండకూడదని తెలిపారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని సందర్శించారు. వర్మీకంపోస్ట్ తయారు చేయాలని, మిగిలి ఉన్న వర్మీ కంపోస్టును వ్యవసాయదారులకు విక్రయించాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ ఎంపిడిఒ సందీప్, పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, శ్రీనివాసులు, గోవర్ధనమ్మ పాల్గొన్నారు.

మహోత్సవాల విజయవంతానికి కృషి

- శ్రీమఠం మేనేజర్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో జరగనున్న శ్రీరాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాల విజయవంతానికి సమిష్టిగా కృషి చేద్దామని శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు కోరారు. మంగళవారం టిటిడి కల్యాణ మండపంలో శ్రీమఠం సిబ్బంది, ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆగస్టు 8 నుంచి 14 వరకు స్వామి ఆరాధన మహోత్సవాలకు వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులకు వసతి, దర్శనం, భోజనం, తాగునీరు, వైద్యం, పారిశుధ్య సేవలు శ్రీమఠం నుంచి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలీసు శాఖ నుంచి తగిన భద్రత, వైద్య సేవలు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రధాన అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు కూడా సహకరించాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసేందుకు తోడ్పాటునందించాలని తెలిపారు. మేనేజర్ సురేష్ కోనాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సుజయీంద్ర ఆరోగ్యశాల వైద్యులు డాక్టర్ సుజయీంద్ర, తహశీల్దార్ కె.రమాదేవి, ఎస్ఐ శివాంజల్, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

బాబు మోసాలను ఎండగడదాం

- వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ.మోహన్ రెడ్డి

ప్రజాశక్తి- ఆలూరు

ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను ఎండగడదామని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ.మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలూరులోని ఉమా కల్యాణ మండపంలో మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో 'చంద్రబాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ'పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన మోసాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా, చేసిన పథకాల్లో కోతలు విధించి చేసిన మోసం గురించి 'చంద్రబాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ' అని చెబుతూ వివరించాలని చెప్పారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చంద్రబాబు మీకెంత అప్పు ఉన్నారో చూపిస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు. వైసిపి మండల కన్వీనర్లు మల్లికార్జున, మారయ్య, ఈషా, జడ్‌పిటిసిలు దొరబాబు, కిట్టు, ఎంపిపి రంగమ్మ పాల్గొన్నారు.



స్కానర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు సమిష్టి ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ తెలిపారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆదోని రెవెన్యూ భవన్‌లో అంగన్వాడీ అర్బన్ కార్యకర్తల మహాసభ నిర్వహించారు. నాయకురాలు సరోజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ, వెంకటమ్మ, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, ప్రాజెక్ట్ నాయకులు పద్మ, వరలక్ష్మి మాట్లాడారు. అంగన్వాడీ సంస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 55 ఏళ్ల క్రితం పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో నెలకొల్పాయని తెలిపారు. ఇప్పటి వరకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక ఆందోళనలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చరిత్ర ఉందన్నారు. రాబోయే కాలంలో జీతాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం అంగన్వాడీలు ఆందోళనలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల యాప్‌ల పేరుతో ఇబ్బందులు పెడుతోందని, ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్బన్ ప్రాజెక్టు కమిటీగా అధ్యక్షులుగా రేణుక, ప్రధాన కార్యదర్శిగా సరోజ, సభ్యులుగా పద్మ, పుష్ప, లక్ష్మీదేవి, లలిత, రాజేశ్వరి, మంజుల, భానును ఎన్నుకున్నారు. **ఎమ్మిగనూరు**లోని పద్మశాలి కల్యాణ మండపంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాలూకా మహాసభ నాయకులు శైలజ అధ్యక్షతన నిర్వహించారు. యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు కార్యదర్శి బి.గోవర్ధనమ్మ, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ వేతనాల పెంపు కోసం ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మిగనూరు ప్రాజెక్టు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.శైలజ, ఉపాధ్యక్షులుగా బి.నీరజ, అరుణ, ప్రధాన కార్యదర్శిగా బి.గోవర్ధనమ్మ, సహాయ కార్యదర్శులుగా ఎస్.నాగలక్ష్మి, బి.పద్మ, ఎం.మల్లేశ్వరి, యుఎం.నాగలక్ష్మి, కమిటీ సభ్యులుగా వరలక్ష్మి, తులసి, లత, బండ విజయలక్ష్మి, శారద, లక్ష్మీదేవి, షమీం, జయమ్మ, పూర్ణ, జైతూన్, హేమలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న వెంకటమ్మ

పట్టణ, మండలాల అధ్యక్షుల ఎంపిక



ఎమ్మెల్యే బీవీతో ఉన్న మహేష్, బండి నవాజ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నియోజకవర్గంలో టిడిపి సంస్థాగత కమిటీల నియామక ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. మంగళవారం ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి నేతృత్వంలో నందవరం మండల అధ్యక్షులుగా మాచాపురం ఖాసీంవలీ, గోనెగండ్ల మండల అధ్యక్షులుగా తిరుపతయ్య నాయుడు, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులుగా కెటి.వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులుగా మాచాని మహేష్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎంపికతో ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి సామాజిక సమతుల్యం పాటించారు. పోటీ పడితే ఓటింగ్ ద్వారా ఎంపిక చేశారు.

మండల అధ్యక్షులుగా వెంకటేష్

ఎమ్మిగనూరు రూరల్ : ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు సమక్షంలో టిడిపి మండల అధ్యక్ష పదవికి ఎన్నిక జరుపగా అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొని కెటి.వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. వెంకటేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బీవీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి దక్కడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేను, శేఖర్‌ను గజమాలతో సన్మానించారు.



టిడిపి మండల కన్వీనర్‌గా తిరుపతయ్య నాయుడు



ఎమ్మెల్యే బీవీతో ఉన్న తిరుపతయ్య

గోనెగండ్ల : టిడిపి మండల కన్వీనర్‌గా గోనెగండ్ల గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు బి.తిరుపతయ్య నాయుడు ఎంపికయ్యారు. మంగళవారం ఎమ్మిగనూరులోని కుర్ని కల్యాణ మండపంలో ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గోనెగండ్ల, నందవరం మండలాల కన్వీనర్ల ఎంపిక నిర్వహించారు. గోనెగండ్ల మండల కన్వీనర్‌గా తిరుపతయ్య నాయుడు ఎంపికయ్యారు.

ఎమ్మెల్యే బీవీకి రుణపడి ఉంటా



టిడిపిలో సాధారణ కార్యకర్తగా చేరి క్రియాశీలకంగా ఉన్న తనను గుర్తించి తనపై నమ్మకంతో మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డికి రుణపడి ఉంటానని తిరుపతయ్య నాయుడు తెలిపారు. మండలంలో అందరి సహకారంతో టిడిపి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవం చేసిన గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

బంధువుల చెంతకు చేరిన వీరేష్

ప్రజాశక్తి - ఆదోని

బంధువులు చెంతకు చేరడం ఆనందదాయకమని బాధితుడు వీరేష్ తెలిపారు. ఆదోనిలోని వెంకన్నపేటలో ఉన్న తాను నాలుగేళ్ల వయస్సులో తప్పిపోయి ఒంటరి జీవితం గడిపానని వాపోయారు. బంధువుల ఆచూకీ తెలపాలని సోమవారం ఆదోని అధికారులను ఆశ్రయించారు. స్పందించిన అధికారులు పేపర్, మీడియాలో వీరేష్ గురించి సమాచారం చేరవేశారు. పేపర్ల ద్వారా వీరేష్ తండ్రి, నానమ్మ పేర్లు తెలుసుకున్న వీరేష్ మేనత్త, ఆమె భర్త జగదీష్ ఆదోనికి చేరుకొని వీరేష్‌ను సంప్రదించారు. తల్లిదండ్రి ఇద్దరు చనిపోయారని, సోలాపూర్‌లో ఉండేవారని జగదీష్ తెలిపారు. దేవనకొండకు చెందిన తాను ప్రస్తుతం కర్నూలులో ఉంటున్నానని చెప్పారు. 27 ఏళ్ల క్రితం బంధువుల చెంతకు చేరాలన్న బాధితుడు వీరేష్ కల నెరవేరినా రక్తసంబంధీకులు చనిపోయారన్న విషయం తెలియడంతో దుఃఖ సాగరంలో మునిగారు. ఒంటరి జీవితం గడిపిన తనకు దూరపు బంధువులు ఉండడం పట్ల అనాథ కాదన్న బెంగ పోయిందని, ప్రస్తుతం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తహశీల్దార్ రమేష్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్ చూపిన చొరవను పలువురు అభినందించారు. ప్రజలకు సమాచారం చేరడంలో మీడియా పాత్ర కీలకమని వీరేష్ కొనియాడారు.



బంధువులతో ఉన్న బాధితుడు వీరేష్

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

- మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్టు కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సంఘం నాయకులు పీరా సాహెబ్, సోమన్న మాట్లాడారు. కార్మికుల సమ్మె 29 రోజులకు చేరినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు కరీముల్లా, అహ్మద్, కర్రెప్ప, వీరేష్, రామాంజి, దాదు, ఫక్రుద్దీన్, ఎలక్ట్రికల్ బాష, అల్తాఫ్, కైలాస్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కె.ఇస్మాయిల్, జి.నాగరాజు మాట్లాడారు. ఈనెల 9న సమ్మెకు సిద్ధం కావాలని కోరారు. ఖాజా, నాయకులు బి.కేసన్న, కె.రాజమ్మ, జి.విక్రమ్ పాల్గొన్నారు.



ఆదోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



ఎమ్మిగనూరులో కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు ఆటోలే దిక్కు..!

- ప్రమాదమని తెలిసినా ప్రయాణం

- కనిపించని బడి బస్సు

ప్రజాశక్తి - హోళగుంద

గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవాలంటే అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామానికి బడి బస్సు లేకపోవడంతో ప్రమాదకరంగా ఆటోలో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన సుమారు 60 మంది విద్యార్థులు నాలుగు కిలోమీటర్ల దూరంలోని హెబ్బటం గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలకు వెళ్లి రావాలంటే ఆటోలు, ట్రాక్టర్, బైక్‌ల ద్వారా వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముగ్గురు ప్రయాంచాల్సిన ఆటోలో 35 మంది విద్యార్థులు ప్రయాణించడంతో పాటు ఆటో టాప్‌పై సైతం చిన్నారులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణిచాల్సిన పరిస్థితి ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారులు బడి బస్సు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

In the court of the II Additional Senior Civil Judge at Ballari
R.A.No: 74/2023

Between:
Abdulla Gubbi by GPA Holder Syed Zainullabuddin ...Appellant
And
Maeharaj & 3 others ...Respondents

To,
1.Mehraj Banu W/o Gubbi Mohammed Jaffar, aged 50 years
2.Gubbi Mohammed Imran S/o Gubbi Mohammed Jaffar Aged 29 years
3.Gubbi Ruksar, D/o Gubbi Mohammed Jaffar aged 23 years All residents of Chinthakunta Village, Halaharvi Mandal, Kurnool(AP)

NOTICE

WHEREAS The Appellant has instituted the instant Appeal to set aside the Judgment & Decree dated 02.09.2023 passed in O.S.No.102/2017 on the file Principal Junior Civil Judge & J.M.F.C Ballari against you. You are hereby summoned to appear in this court on 18/08/2025 at 11.00 a.m. either in person or by an Advocate duly instructed and able to answer all material questions relating to the petition failing wherein the matter will be heard and determined exparte.

You are hereby further directed to file on that day, your Counter together with a list of documents upon which you intend to rely. Given under my hand and seal of this court on this 24 th day of June 2025

By Order of Court

A.MUKTHA BAI, Advocate for the Appellant ,

Shiristedar Principal Senior Civil Judge& CJM at Court, Ballari

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KURNOOL
I.A NO. 52 / 2024 in A.S NO. 17 / 2021

S. Mohammed Hussain. ..Appellant / Petitioner
-vs-
1. Pedda Venkateswarlu
2. Chinna Venkateswarlu (Died). ...Respondents

NOTICE TO PROPOSED LRs of R2 CHINNA VENKATESWARLU(R1 to R4 in I.A)

1. Renuka Bai W/o Chinna Venkateswarlu
2. Hemalatha D/o Chinna Venkateswarlu
3. Sumalatha D/o Chinna Venkateswarlu
4. Pavan Kumar S/o Chinna Venkateswarlu

All are R/o Kota Street, Near Muslim Burial Ground, Panchalingala Village, Kurnool Mandal & Dist.

పై నంబరు అప్పీలులో 2వ రెస్పాండెంటు అయిన చిన్న వెంకటేశ్వర్లు చనిపోయనాడని అతనికి పై కనపరచిన 1 నుండి 4 రెస్పాండెంట్లను వారసులుగా చేర్చుమని అర్జీదారు ,అప్పిలెటు అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 1 నుండి 4 రెస్పాండెంట్లు అయిన మీకు ఆక్షేపణ ఉన్న 16-7-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరె పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు అప్పీలును నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 16-7-2025

ఐ.జోసెఫ్,
కె. క్రిష్ణ మోహన్ రెడ్డి,
అప్పిలెంటు పరం అడ్వకేట్లు, కర్నూలు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KURNOOL

E.P. No. 97/2020 in O.S. 671/09

Smt. Janaki Bai .... Petitioner/D.Hr
Vs
Ganathe Ramesh Rao and other .... Respondents/J.Dr

To,
J.D.R. No.1
Ganathe Ramesh Rao,
S/o. Ganathe Ramachandra Rao,
R/o. H.No. 76-99-1A, Radha Nagar,
Kallur, Kurnool - 518004.

పై కోర్టు యందు D.Hr. తనకు రావలసిన మనోవర్తి వసూళ్ళ నిమిత్తము పై E.P. నీపై దాఖలు చేసియుంటున్నారు. సదరు E.P. నీ హాజరు నిమిత్తము తేది 30-07-2025 ఉదయం గం॥ 10-30 ని॥లకు హాజరయి, ఏమై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది : 30-07-2025

M.D.V. Jogaiah Sarma
D.Hr. పరం అడ్వకేట్,
కర్నూలు.

ఘనంగా కృష్ణమ్మ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ పుట్టినరోజు వేడుకలు నాయకులు, అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. మంగళవారం ఆదోనిలోని నివాసం వద్ద కేక్ కట్ చేసి గజపూలమాలతో ఆమెను సన్మానించారు. కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, మాజీ ఎంపిపి బడాయి పంపాపతి, టిడిపి రాష్ట్ర నాయకులు ఉమ్మి సలీం, శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి, సౌదీ రావుఫ్, సింహం నాగేంద్ర, మాజీ ఎంపిపి మురళీ, గుడిసె శ్రీరాములు, నాగరాజు హాజరై కృష్ణమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ... 2004లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ కృష్ణమ్మ ప్రజాసేవలో నేటికీ ముందుంటూ, పార్టీకి విశేషంగా సేవలందించారని కొనియాడారు. ఉన్నత చదువులు చదివినప్పటికీ మహిళగా ఆమె రాజకీయ రంగం ఎంచుకోవడం అభినందనీయమని తెలిపారు. ఆమె గతంలో ఫుడ్ కమిషన్ సభ్యులుగా సేవలందించారన్నారు. అంతకుముందు రక్తదాన శిబిరంలో 50 మంది కార్యకర్తలతో కలిసి ఆమె కూడా రక్తదానం చేశారు. అన్న క్యాంటీన్లలో భోజన వసతితో సేవా కార్యక్రమాలు నిర్వహించగా, త్వరలో ప్రతి గ్రామంలోనూ మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని కృష్ణమ్మ తెలిపారు. మాజీ సర్పంచి గోవిందు, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచి కపటి మాధవ్, మాజీ కౌన్సిలర్ మారుతి, టిడిపి సీనియర్ నాయకులు మారుతీ రావు, మాజీ ఎంపిటిసి ఆరెకల్ తిమ్మారెడ్డి, బజారప్ప, బంగారయ్య, హుస్సేనప్ప, సాధిక్ వలీ, విఎం.గోపాల్, ఓంకార్, గణేష్, ఎల్లప్ప, మల్లయ్య, బంగారు బాబు, సుంకన్న, సవారి, కుప్పగల్లు హనుమంతు, తిమ్మప్ప, అంజి, పెసలబండ పురుషోత్తం, ఖాసీం, అశోక్, చిన్నస్వామి, దస్తగిరి, రాజు, ఆంజనేయులు, బాలు, అసేన్ బాష, భగవాన్ సింగ్, గజరాజు సింగ్, రాఘవరెడ్డి, రఘు, మహాలింగ, మాంత్రికి మునిస్వామి ఉన్నారు.



కృష్ణమ్మను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

యోగాంధ్ర లక్ష్యంగా కృషి

- వెలుగు సిసి జనార్ధన్ - ఉత్తమ ప్రతిభకు అవార్డు అందుకున్న జనార్ధన్

ప్రజాశక్తి - నందవరం



కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న జనార్ధన్

యోగాంధ్ర లక్ష్యంగా కృషి చేస్తానని, యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడమే తన లక్ష్యమని నందవరం మండల వెలుగు సిసి కె.జనార్ధన్ తెలిపారు. గోనెగండ్ల మండలం పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన కె.జనార్ధన్ నందవరం మండలం వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతిభ చూపి వ్యక్తిగత విభాగంలో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు తెలిపారు. జూన్ 11న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చూపినట్లు చెప్పారు. మంగళవారం కర్నూలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రంజిత్ బాషా అభినందించి ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేశారని తెలిపారు. అలాగే సెట్కూరు సిఇఒ డాక్టర్ కె.వేణుగోపాల్ వ్యక్తిగత ప్రోత్సాహక బహుమతిని అందజేశారని చెప్పారు. యోగాపై మండల ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. తన విజయానికి కారణమైన నందవరం వెలుగు ఎపిఎం రాఘవేంద్ర, నందవరము ఎంపిడిఒ పుల్లయ్య, గోనెగండ్ల ఎంపిడిఒ మణిమంజరికి కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి : టిడిపి

ప్రజాశక్తి - నందవరం



మండలంలో టిడిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని టిడిపి నాయకులు ఖాసీంవలీ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఖాసీంవలీని టిడిపి మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే బీవీకి, తనకు సహకరించిన టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో మండలంలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించారని చెప్పారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీని వాడవాడలా బలోపేతం చేస్తామని తెలిపారు. ఖాసీంవలీ ఎన్నిక సందర్భంగా టిడిపి నాయకులు, ఆయన అభిమానులు భారీ ఎత్తున పూలమాలలు, శాలువాతో సన్మానించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - కోసిగి

స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం బదిలీపై వెళ్లిన 21 మంది ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పరిమళాదేవి ఆధ్వర్యంలో సన్మానించారు. ఎంఇఒలు మొయినుద్దీన్, ఎం.శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యార్థులకు బోధించడం, సబ్జెక్టుల్లో మెళకువలు నేర్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. పాఠశాల పీడీ ఖలీల్ అహ్మద్, రమణ కుమార్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

గౌరవమైన వృత్తి వైద్య రంగం

- ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి - ఆదోని



ఆదోనిలో వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సమాజంలో గౌరవమైన వృత్తి వైద్య రంగమని లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సామాజిక సేవ చేసిన వైద్యులు సుజాతను చిన్న పిల్లల ఆస్పత్రిలో పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడారు. సామాజిక సేవ చేసిన ప్రముఖ కంటి డాక్టర్ కృష్ణమూర్తి, దంత వైద్యులు అల్తాఫ్, ఆయేషా, వినయ్ కుమార్‌ల సేవలు అభినందనీయమని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఆదోని లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ ప్రసాదరావు, క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్ గుప్తా, కోశాధికారి వనప రాజు, విశిష్ట సభ్యులు నీల మోహన్, గోవిందరాజమూర్తి ఉన్నారు. **దేవనకొండ** ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యాధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే నిర్వహించారు. దేవనకొండ, తెర్నేకల్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు కేక్ కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. వైద్యాధికారులు కల్యాణ్, అరుణ జ్యోతి, వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణ అధికారి రంగస్వామి పాల్గొన్నారు.



దేవనకొండలో వైద్యులను సన్మాస్తున్న వైద్యాధికారులు

కార్యకర్తల అభిమానం వెలకట్టలేనిది

- టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య

ప్రజాశక్తి - కౌతాళం



ఉల్లిగయ్యను సన్మానిస్తున్న నాయకులు

టిడిపి కార్యకర్తలు, వివిధ గ్రామ నాయకుల అభిమానం వెలకట్ట లేనిదని టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య పేర్కొన్నారు. మంగళవారం ఉల్లిగయ్య పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... తనపై చూపిన అభిమానం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కార్యకర్తలు, అభిమానులే తన ఆస్తి అని గర్వంగా చెప్పుకుంటానని ఆనందం వ్యక్తం చేశారు.

డిఐజిని కలిసిన బొజ్జమ్మ

ప్రజాశక్తి - దేవనకొండ

పోలీసు శాఖ కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్‌ను రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ, ఆమె భర్త మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఐజికి శాలువా వేసి సన్మానించారు.



ఘనంగా గోకుల్ విహార్ యజమాని పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - మంత్రాలయం

గోకుల్ విహార్ హోటల్ యజమాని రవి పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక గోకుల్ విహార్ హోటల్‌లో భాగస్వాములు అంజి, ఇతర పని చేస్తున్న సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలతో రవికుమార్‌కు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మూడు హోటళ్లను నడుపుతున్న నేపథ్యంలో హోటళ్లలో పని చేస్తున్న వారంతా కలిసి సంబరాలతో మూడు కేక్‌లు తెచ్చి శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఇంజినీరు ఉబ్బ శ్రీనివాసులు, ఎన్ఎపి ఆంజనేయులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న రవి